తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY
సంపుటి : 22 సంచిక : 292 | ఆదివారం సెప్టెంబర్ 29 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

అబుదాబి వేదికగా ఐఫా సినీ పండగ

8 లో..

ఇదండీ..కబురు..





## బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు

- మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోడీ

- వేర్పాటువాదం..రక్తపాతానికి చోటులేదు

**కబురు న్యూస్,జమ్మూ,సెప్టెంబర్ 28 :** తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు.

మిగతాద్ది 2 లో

## న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

**కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 28** ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానం గా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరం అని అన్నారు .




2

- నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం

- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రములో , ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నది అని తెలిపారు . దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు .మహాత్మా గాంధీ ,డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ,కరుణ వృత్తి పర నైపుణ్యాల సమ్మేళనం ఆ మహా మానవులు అందించిన సూత్రమని అన్నారు . సున్నితత్వం న్యాయబద్ధతఅనే రెండు గుణాల కలయికగా ఆ మహా నాయకులు ఉండినారు అని ఆమె కొనియాడారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం ఆ విలువలను పాటించాలి అని ఆమె చెప్పారు . మన రాజ్యాంగ విలువ లో కీలకమైన సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలని పట్టభద్రులకు ఆమె సూచించారు . నిజాయితీ, ధైర్యం విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులు గా నూతన స్నాతకులుఉండాలని ఆమె కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలిక విద్యార్థులు పతకాలు బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అధ్యక్షుడు ముర్ము తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యాసంస్థల్లో బాలికా విద్యార్థులు

## హైడ్రాను బూచిగా చూపిస్తే.. భవిష్యత్ తరాలకు నష్టమే: రంగనాథ్



02

**కబురు న్యూస్,హైదరాబాద్:సెప్టెంబర్ 28 :** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు."కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు.

# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

» పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం

» మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 28** మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు.

మిగతాద్ది 2 లో



02

## హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే

కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

కేంద్రమంత్రి బండి సంజ్ సంచలన వ్యాఖ్యలు

**కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 28** చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు.

## ముగిసిన జానీ మాస్టర్ పోలీసు కస్టడీ



02

హైదరాబాద్ : అత్యాచార ఆరోపణలు, పోక్సో కేసులో అరెస్టయిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పోలీసు కస్టడీ ముగిసింది. ఈ కేసులో నాలుగు రోజులపాటు అతడిని నార్సింగి పోలీసులు విచారించారు. అనంతరం పోలీసు స్టేషన్ నుంచి ఉప్పరపల్లి కోర్టుకు తరలించారు. కోర్టులో హాజరుపరిచిన అనంతరం చంచల్‌గూడ జైలుకు అతడిని తరలించనున్నారు. తనపై అత్యాచారానికి పాల్పడ్డారంటూ ఓ అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.



02

## జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ ఫుల్

మరిన్ని యార్డుల కోసం జిహెచ్ఎంసి అన్వేషణ

నగరం చుట్టుపక్కల పలు భూముల గుర్తింపు

**కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 28** హైదరాబాద్ ప్రజలు ఊడ్చి పడేసిన చెత్తతో జవహర్ నగర్ డంపింగ్ యార్డు నిండిపోయింది. ఇప్పటికే కిలోమీర్ల పరిధిలో కంపు కోడుతోంది. ఈ క్రమంలో మరిన్ని డంపింగ్ యార్డుల అవసరం ఏర్పడింది. దీంతో మహానగరం చుట్టూ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై వ్యర్థాల భారం తగ్గించేలా ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించారు.

# సంపాదకీయం

## 'తక్షణ న్యాయం' ప్రమాదకరం

సర్వోన్నత న్యాయస్థానంతో సహా దేశంలో వివిధ హైకోర్టులు అడపా దడపా అక్షింతలు వేస్తున్నా ఎన్‌కౌంటర్ల జాడ్యం పోయేలా లేదు. ఏ పార్టీ ఏలుబడి ఉందన్నదాంతో నిమిత్తం లేకుండా దాదాపు అన్ని రాష్ట్రాల తీరూ ఇదే. కనీసం స్క్రిప్టు మార్చడానికి కూడా పోలీసులు ప్రయత్నించరు. ముద్దాయిని/ముద్దాయిలను నేరస్థలానికి తీసుకెళ్లినప్పుడో, న్యాయస్థానంలో హాజరు పరచడానికి వెళ్తున్నప్పుడో హఠాత్తుగా తిరుగుబాటు చేసి పోలీసుల నుంచి తుపాకి గుంజుకుని కాల్చబోవటం, ఈలోగా పోలీసులు అప్రమత్తమై ఎదురుకాల్పులు జరపడం వీటన్నిటి సారాంశం.పోలీసులకు స్వల్ప గాయాలు కావటం కూడా అన్నిచోట్లా డిటో. అక్షయ్ షిండే అనే నేరగాడిని మహారాష్ట్ర పోలీసులు హతమార్చిన తీరుపై బొంబాయి హైకోర్టు బుధవారం అనేక సందేహాలు వ్యక్తం చేసింది. వాహనంలో వెళ్తుండగా షిండే తిరగబడి పిస్తోల్ గుంజుకుని కాల్పులు జరిపే సమయంలో నలుగురు పోలీసులున్నా అతగాణ్ణి లొంగదీయలేకపోవటం ఏమిటని ప్రశ్నించింది. అసలు తుపాకులు, పిస్తోళ్లు ఉపయోగించటం తెలియని వ్యక్తి ఆయుధాన్ని అన్‌లాక్ చేసి కాల్పులు జరపటం ఎలా సాధ్యమని అడిగింది. ఈ ప్రశ్నలు సహేతుకమైనవి.బద్లాపూర్ స్కూల్ ఉదంతం ఘోరమైనది. గత నెల 13న ఒక పాఠశాలలోని మరుగుదొడ్డి వద్ద ఇద్దరు కిండర్‌గార్టెన్ పిల్లలపై నిందితుడు లైంగిక నేరానికి పాల్పడ్డాడని ఆరోపణ. ఘటనపై పిల్లల తల్లిదండ్రులకు తెలిసి ఫిర్యాదుచేస్తే ముద్దాయిని ఆగస్టు 17న అరెస్టు చేశారు. స్కూల్ యాజ మాన్యంపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హైకోర్టు ప్రశ్నించాకగానీ ప్రిన్సిపాల్, సంస్థ చైర్మన్, కార్యదర్శిలపై పోక్సో కేసు పెట్టలేదు. ఆ స్కూల్ నిర్వహణ ఎంత ఘోరంగా ఉన్నదో చూస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. నిబంధనల ప్రకారం ఉండాల్సిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. అసలు ఆడపిల్లలు ఉపయోగించే మరుగుదొడ్డి వద్ద మహిళను నియమించాలని కూడా వారికి తోచలేదు. వీటన్నిటినీ తనిఖీ చేయాల్సిన విద్యాశాఖ పట్టించుకోలేదు. ఇంతమంది నిర్లక్ష్యం ఫలితంగా ఇద్దరు చిన్నారులు బాధితులుగా మారాక మాత్రం కఠిన చర్య తీసుకున్నట్టు కనబడటం కోసం వక్రమార్గం అనుసరించారు. స్కూల్ నిర్వాహకులు బీజేపీకి కావలసినవారు గనుకే ఎన్‌కౌంటర్ నాటకం ఆడారని శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం నాయకుడు సంజయ్ రౌత్ ఆరోపణ. నిజానిజాల మాటెలా ఉన్నా ప్రభుత్వాధికారులు మెతగ్గా వ్యవహరించారన్నది మాత్రం వాస్తవం.గత రెండు నెలల్లో మూడు ఎన్‌కౌంటర్లు జరిపి తమిళనాడు పోలీసులు ముగ్గురు నిందితులను హతమార్చారు. మావోయిస్టుల ప్రభావం అధికంగావున్న ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌లు జరగకపోతే వార్త. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ఏలుబడిలో ఎన్‌కౌంటర్ల జోరు అధికమే. గత ఏడున్న రేళ్లలో యూపీ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు 49 మందిని కాల్చిచంపారు.గత సోమవారమే మరొకరిని హతమార్చి అర్థ సెంచరీ పూర్తి చేశారని మీడియా కథనాలు చెబుతున్నాయి. ఎన్‌కౌంటర్ మృతులంతా అమాయకులనీ, సచ్ఛీలురనీ ఎవరూ అనరు. ఎన్నో ఆరోపణలున్నవారే. కానీ నేర గాళ్లను శిక్షించటానికి ఒక విధానం ఏర్పర్చుకున్నప్పుడూ, దానికి అనుగుణంగా భిన్న వ్యవస్థలు పనిచేస్తున్నప్పుడూ ఇష్టారాజ్యంగా కాల్చిచంపే అధికారం పోలీసులకెక్కడిది? ఇది ఎక్కడికి దారి తీస్తుంది? ఇలాంటి కేసులను విచారించినప్పుడల్లా న్యాయస్థానాలు నిశితంగా ప్రశ్నిస్తున్నాయి. కానీ ఎక్కడా ఇవి ఆగుతున్న దాఖలాలు లేవు. 2006లో ఇద్దరు నిందితులను నవీ ముంబైలో పట్టుకుని వారిలో ఒకరిని ఎన్‌కౌంటర్ చేసిన కేసులో 12 మంది పోలీసులకు కిందికోర్టు విధించిన యావజ్జీవ శిక్షను బొంబాయి హైకోర్టు ధ్రువీకరించటంతోపాటు కింది కోర్టు నిర్దోషిగా విడిచిపెట్టిన 'ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు' ప్రదీప్ శర్మకు కూడా యావజ్జీవ శిక్ష ఖరారు చేసింది. న్యాయవాది అయిన ఎన్‌కౌంటర్ మృతుడి సోదరుడు అతను అరెస్టయ్యాక ఉన్నతాధికారులకూ, న్యాయస్థానానికీ టెలిగ్రామ్‌లు, ఫ్యాక్స్ మెసేజ్‌లు పంపటం, కాల్ రికార్డులు సేకరించటం పర్యవసానంగా ఇదంతా సాధ్యమైంది. కానీ ఎన్ని కేసుల్లో ఎందరు ఇలా చేయగలుగుతారు?ఎన్‌కౌంటర్లను వ్యతిరేకించే పౌరహక్కుల సంఘాల నేతలనూ, పౌర సమాజ కార్యకర్తలనూ నేరగాళ్లకు వత్తాసు పలుకుతున్నవారిగా ముద్రేయటం పాలకులకూ, పోలీసులకూ అలవాటు. కొన్ని సందర్భాల్లో ఎన్‌కౌంటర్‌లు సాగిస్తున్న పోలీసులను సమాజంలోని భిన్నవర్గాలవారు ప్రశంసించటం కూడా కనబడుతుంది. 'తక్షణ న్యాయం' కోరేవారికి ఇది సబబే అనిపించవచ్చు. కానీ ఈ క్రమంలో ప్రభుత్వాల బాధ్యతనూ, జవాబుదారీతనాన్నీ ఉపేక్షించటం లేదా? అసలు పోలీసు కాల్పుల్లో మరణించినవారే నిజమైన దోషులని ఏ ప్రాతిపదికన నమ్మాలి? ఈ ధోరణివల్ల అసలు దోషులు తప్పించుకునే ప్రమాదంతోపాటు మరిన్ని నేరాలు జరగటానికి ఆస్కారం ఉండదా? కోల్‌కతాలోని పీజీ కర్ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఉదంతమే తీసుకుంటే సక్రమంగా దర్యాప్తు జరిగింది గనుకే మాఫియాల ఆధిపత్యం, వారి అండతో ఆసుపత్రి ఉన్నతాధి కారులు సాగిస్తున్న తప్పుడు పనులు బయటపడ్డాయి. నేరాలకు తావులేని వాతావరణం ఏర్పర్చటానికీ, వాటి నియంత్రణకు దోహదపడే చర్యలకూ బదులు నేరగాళ్లను హతమార్చే విధానం సమాజాన్ని బండబారుస్తుంది. అధికారులకు తాము ఏం చేసినా అడిగేవారు లేరన్న భరోసానిస్తుంది. కఠినమైన చట్టాలు, పకడ్బందీ దర్యాప్తు, న్యాయస్థానాల్లో చురుగ్గా విచారణ వంటివి మాత్రమే సమాజ భద్రతకు తోడ్పడతాయి. అది మరిచి 'తక్షణ న్యాయం' కోసం వెంపర్లాడటం సరికాదు.

## హైడ్రాను బూచిగా చూపిస్తే.. భవిష్యత్ తరాలకు నష్టమే: రంగనాథ్

మొదటి పేజీ తరువాయి

ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదు.ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదు" అని రంగనాథ్ వివరించారు.

# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

మొదటి పేజీ తరువాయి

అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చనిపోయిందన్నారు. ఇవ్వన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహీ చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహీ చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు.హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడైనా రావచ్చని, తాము మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో చెరువులు,నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. నగర వ్యాప్తంగా వేలాది ఇళ్లను ఇప్పటికే నేలమట్టం చేసింది. దీంతో లక్షలాది మంది బాధితులుగా మారారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలను కలిసి.. తమ గోడు చెప్పుకునేందుకు వారంతా శనివారం ఉదయం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్‌రావుతోపాటు సబితా ఇంద్రారెడ్డికి వారు.. తమ గోడు వినిపించారు. ఈ సందర్భంగా వారి ఆవేదన విన్న హరీశ్‌రావు కాస్తా ఎమోషనల్ అయ్యారు. బీఆర్ఎస లీగల్ సెల్ మీకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బాధితులకు వారు హామీ ఇచ్చారు. మరోవైపు అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. హైడ్రా తమ ఇళ్లను సైతం కూల్చివేస్తారనే భయంతో కూకట్‌పల్లిలోని నల్ల చెరువుకు చెందిన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. తమ ఇళ్లను హైడ్రా కూల్చివేస్తుందని భయంతో సదరు మహిళ బలవన్మరణానికి పాల్పడింది. గతవారం నల్ల చెరువులో నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే. స్థానికంగా 20 ఇళ్లకు ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. దీంతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఇక ఈ ఘటనపై హైడ్రా చీఫ్ ఎవి రంగనాథ్ స్పందించారు. బుచ్చమ్మ మరణానికి హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం ఇచ్చారు. ర ఃాష్ట్రంలో చెరువులు, నాలాలు ఆక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను గుర్తించి కూల్చి వేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. దీనికి అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. దీంతో నగరంతోపాటు నగర శివారు ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. దీంతో వేలాది ఇళ్లను కూల్చివేశారు. ఆ సమయంలో హైడ్రా అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయినా వీటిని ఏ మాత్రం లక్ష్య పెట్టకుండా హైడ్రా తన పని తాను చేసుకు పోతుంది. దీంతో బాధితులంతా బీఆర్ఎస్ భవన్‌కు క్యూ కడుతున్నారు. అందులోభాగంగా ఈ రోజు కేటీఆర్, హరీశ్‌రావులను కలిసేందుకు వారంతా బీఆర్ఎస్ భవన్‌కు చేరుకున్నారు.

# జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ ఫుల్

మొదటి పేజీ తరువాయి

ఆ భూములను బల్దియాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్లకు కమిషనర్ ఆమ్రపాలి లేఖ రాశారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని లేఖలో కోరారు. ప్యారానగర్‌తో పాటు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలోని ఖానాపూర్, సంగారెడ్డి పటాన్‌చెరు మండలంలోని లక్డారం, దుండిగల్, చౌటుప్పల్‌లోని మల్కాపూర్ ప్రాంతాల్లో భూములను డంపింగ్ యార్డు ఏర్పాటుకు గుర్తించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు దుర్వాసన రాకుండా, పర్యావరణంపై ప్రభావం పడకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వ్యర్థాల పునర్వినియోగం, నిర్వహణ చేపడతామని అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా తడి చెత్త నుంచి బయో గ్యాస్, సేంద్రియ ఎరువులు, పొడి చెత్త నుంచి విద్యుదుత్పత్తికి ఏర్పాట్లు చేయనున్నారు. ప్యారానగర్‌లోని 152 ఎకరాల స్థలాన్ని డంపింగ్ యార్డు కోసం గతంలో గుర్తించారు. రహదారి, ఇతరత్రా నిర్మాణ పనులూ ప్రారంభించారు. స్థానికులు అడ్డుకోవడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇక్కడ 15 మెగావాట్ల సామర్థ్యంతో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే ఎ÷-లాంట్‌ను నిర్మించాలని భావిస్తున్నారు. రోజూ 270 టన్నుల తడి చెత్తతో బయోగ్యాస్ ఉత్పత్తికి ఏర్పాటుచేయనున్నారు. చెత్తనూ భూగర్భంలోని బంకర్‌లో వేసి తడి, పొడి చెత్తగా వేరు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కాగా, ప్రస్తుతం నగరంలో రోజూ 7,500 మెట్రిక్ టన్నుల చెత్త వెలువడుతోంది. ప్రస్తుతం జవహర్‌నగర్‌లో లక్ష టన్నులకుపైగా టన్నుల వ్యర్థాల తడి, పొడి చెత్త కుప్పలు ఉన్నాయి.

# హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే

మొదటి పేజీ తరువాయి

'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

# బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు

మొదటి పేజీ తరువాయి

తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు. 2016 సెప్టెంబర్ 18న భారత్ చేపట్టిన సర్జికల్ దాడులను ప్రధాని గుర్తుచేస్తూ, సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము విస్పష్టమైన సందేశం ఇచ్చామని, ఇది న్యూ ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదని చాలా స్పష్టంగా తెలియజేశామని అన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపెట్టమని ఆర్మీని నిలదీస్తోందని ప్రధాని విమర్శించారు. కాగా, అక్టోబర్ 1న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తుడి (మూడవ) విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

మొదటి పేజీ తరువాయి

మంచి ప్రతిభను చూపుతున్నారు అనిఆమె అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శన తో మనల్ని గర్వపడేలా చేస్తున్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం,సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదు అన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు , బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్విభాగ అధ్యయనాలు చేయడం ఆధునిక విద్యారంగంలో చాలా ప్రధానం అని, నల్సార్ బోధనా అభ్యసన పరిశోధన కార్యక్రమాన్ని విస్తరించడానికి, యూనివర్శిటీ విద్య విభాగాలను వైవిధ్యపరచడానికి ఉదారంగా సహాయం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి బహూకరించారు. బీ ఏ ఎల్ ఎల్బఈ కి చెందిన భవ్య జోహారి డి పది బంగారు పతకాలతో బంగారు పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అమిషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, గౌరవనీయులైన జస్టిస్ పి.ఎస్. నరసింహ, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి పట్టభద్రులైన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీహెచ్‌డీలు, లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో వరుసగా 68 మరియు 48 మాస్టర్స్ డిగ్రీలు ఉన్నాయి, 115 మరియు 28బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ల లో , ప్రదానం చేయబడ్డాయి.ఆనంద ఉత్సాహలతో స్నాతకోత్సవం ముగిసింది.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహులు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ఛాన్సలర్ అలోక్ ఆరాధే ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. స్నాతకోత్సవ ఊరేగింపునకు ప్రొఫెసర్.ఎన్.వాసంతి రిజిస్ట్రార్ నల్సార్ విశ్వవిద్యాలయం నేతృత్వం వహించారు.అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి రాకతో నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## వంద పడకలతో తాత్కాలిక షెడ్డు ఆసుపత్రి నిర్మాణం...

# సలహాదారు పోచారం





**- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు... పోచారం శ్రీనివాస్ రెడ్డి**





**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**

బాన్సువాడ పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరడంతో నూతనంగా ఏరియా ఆసుపత్రికి భవనం నిర్మించడం జరుగుతుందని, రోగుల తాకిడి ఎక్కువ కావడంతో తాత్కాలికంగా షెడ్డు నిర్మించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో ఏరియా ఆసుపత్రి రోగులకు సేవలు అందించడంలో రోగుల తాకిడి ఎక్కువ కావడంతో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ శనివారం ఉదయం ఆసుపత్రిని పరిశీలించి, రోగులకు తాత్కాలిక షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు ఎమ్మెల్యే పోచారం దృష్టికి తీసుకుపోగా, మధ్యాహ్నం ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డితో కలిసి షెడ్డు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మాతా శిశు ఆసుపత్రి వెనకాల తాత్కాలికంగా వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి షెడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రిలో శానిటేషన్ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, ఆస్పత్రి సూపరిండెంట్ పర్యవేక్షణలో పనులు చేయాలని, పనులు చేయని వారు ఎంతటి వారైనా వారిని తొలగించి కొత్తవారిని నియమిస్తామన్నారు. కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల నుండి ఐదుగురు వైద్యులు డిప్యూటేషన్ పై ఆసుపత్రికి రానున్నట్లు, మరిన్ని వైద్యుల పోస్టులు భర్తీ చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఆస్పత్రి వచ్చే రోగుల పట్ల స్నేహభావంతో

## కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లో భార్య భర్తల మధ్య రాజీ...



**కబురు న్యూస్, బోధన్ సెప్టెంబర్ 28..**

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ఆధ్వర్యంలో భార్య భర్తల మధ్య రాజీ కుదిర్చారు. బోధన్ పట్టణంలోని ఏక చక్ర నగర్ కాలనీకి చెందిన భాధితురాలు తన భర్త.. తనను, తన పిల్లలను పట్టించుకోవడంలేదని కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను ఆశ్రయించడం జరిగింది. కమ్యూనిటీ మీడియేటర్స్ ఇరువురితో వారం రోజుల పాటు చర్చించి శనివారం వారిద్దరిని మండలి చైర్మన్ ఎదుట హాజరుపరచి ఇరువురి పరస్పర అంగీకారంతో రాజీ కుదిర్చడం జరిగిందని కమ్యూనిటీ సెంటర్ మీడియేటర్స్ పద్మ సింగ్, సుజాత, రాజేందర్ సింగ్ లు తెలిపారు.

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన...



**కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్ 28...**



బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పట్టణ పోలీసులు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం పట్టణ సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో కళాశాలలో పోలీసు కళాబృందం వారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు.

# పాఠశాల,ఆలయాలకు విరాళాలు అందిస్తూ ముందుకు వెళుతున్న పైడి ఎల్లారెడ్డి





**- చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్న పైడి ఎల్లారెడ్డి**



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**

కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తండా, క్యాసంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు 50,000,, సరంపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళాలు అందిస్తూ బిజెపి నాయకులు శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి ముందుకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఎంతోమందికి తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం కోసం బెంచీలు, డిజిటల్ బోర్డ్స్ అందించడం జరుగుతుందన్నారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామాలలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పేద ప్రజలకు నాణ్యమైన నీరును అందించడం జరుగుతుందన్నారు. సమాజంలో విద్యతోనే సమాజం మారుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా, రాజకీయ నాయకులుగా సమాజంలో రాణించి దేశానికి సేవలో అందిస్తున్నారని, వారి బాటలోనే విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి తమకంటూ మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల అంజయ్య, నాగిరెడ్డిపేట్ మాజీ ఎంపీపీ రాజుదాస్, విద్యార్థిని, విద్యార్థులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాలూర తహసిల్దార్ శశిభూషణ్ ను సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు...



**కబురు న్యూస్, బోధన్ సెప్టెంబర్ 28..**

బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండల తహసీల్దార్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన శశి భూషణ్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం సాలూర మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శశిభూషణ్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్బంగా శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగురావు, ఉపాధ్యక్షులు సాయిలు, చందు, యువనాయకులు గోనెవర్ నరేష్, వాగ్మారె విశాల్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సత్కరించిన డాక్టర్ హకీమ్

**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**

కోటగిరి మండలంలోని జల్లాపల్లి ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని సిద్ర తంకీన్ ఇస్లామిక్ క్విజ్ కాంపిటీషన్లో డివిజన్ స్థాయిలో మొదటి బహుమతి సాధించినందుకు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఏంఏ హాకీమ్ శాలువా పూలమాలతో సత్కరించి మెమొంటో నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వజాహత్ ఉన్నిసా, మాజీ సర్పంచ్ అమీనాభి షేరు, సయ్యద్, గౌస్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక అందజేసిన డాక్టర్ ఎంఏ హకీమ్

**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**

పోతంగల్ మండలంలోని హంగర్గా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పుట్ట మదారి కుటుంబాన్ని డాక్టర్ హకీమ్



పరామర్శించి పరామర్శించే ఆయన భార్య సరూబాయికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమీనా బి షేరు, రాములు తదితరులు పాల్గొన్నారు

## టిపిసిసి అధ్యక్షునికి ఘన స్వాగతం పలుకుదాం....

### కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

### - ఈనెల 4న కాంగ్రెస్ శ్రేణులు నిజామాబాద్ తరలి రావాలి... కార్పొరేషన్ చైర్మన్



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**

రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మొదటిసారి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో నిజామాబాద్ తరలి రావాలని టీపీసీసీ అధ్యక్షునికి ఘన స్వాగతం పలుకుదామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, నిజామాబాద్ ఈనెల 4న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలుకుదామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మహేష్ కుమార్ గౌడ్ కు పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి ఎమ్మెల్సీ పదవితో పాటు టిపిసిసి అధ్యక్షునిగా నియమించిన పార్టీ అధిష్టానానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆవిష్కరించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు ముందుండి రాణించాలన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్,పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, స్థానిక నాయకులు రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు హైడ్రా గురించి పుకార్లు నమ్మవద్దు...

### - మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ..



**కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్ 28..**



బోధన్ పట్టణ ప్రజలు హైడ్రా గురించి వచ్చే పుకార్లు నమ్మవద్దని మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు హైడ్రా విషయంలో పట్టణ ప్రజలు గందరగోళంతో భయాందోళనలకు గురవుతున్నారని ఈ అంశంపై మున్సిపల్ చైర్ పర్సన్ స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతో సభ్యులు లేవలెత్తిన అంశంపై పట్టణ ప్రజలు ఎలాంటి ఆందోళనల గురి కావద్దని హైడ్రా లాంటి ఎలాంటి సర్వేలు జరగలేదని స్పష్టం చేశారు. ప్రవేశపెట్టిన ఎజెండా అంశాలను సర్వ సభ్య సమావేశం ఆమోదింపజేసింది. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులు చిన్ననాటి నుండే చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి.... సోషల్ వర్కర్ మోహన్

**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**



విద్యార్థులకు మనుషుల అక్రమ రవాణా చట్టం, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ పై బాలల సంరక్షణ విభాగం అధికారులు అవగాహన కల్పించారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలోని జ్యోతిబాఫూలే వసతిగృహం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మోహన్ మాట్లాడుతూ మనుషులను బలవంతంగా లేదా మోసంతో ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించి వారితో వ్యాపారం చేసి లబ్ధి పొందే వారిపై చట్టం కఠినంగా వ్యవరిస్తుందన్నారు. ఈ సందర్భంగా బాల సంరక్షణ అధికారి మోహన్ మాట్లాడుతూ చిన్నారులపై జరిగే లైంగిక నేరాలపై రక్షణ చట్టం 2012 గురించి ఆయన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ చిన్నారులపై ఎంతటి వారు లైంగిక దాడులకు గురిచేసిన వారిపై కఠిన చట్టాలు శిక్షలు అనుభవించక తప్పదన్నారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకొని తమ పరిసరాలలో జరిగే బాల్యవివాలను అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకున్న వారి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా సమాచారం అందించి ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ మోహన్, సూర్య ప్రకాష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి





## - 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్....

**కబురు న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 28 :**

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఎజెండా అంశాల వారీగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద రోడ్డు నిర్మాణంతో పాటు ఆయా చోట్ల రహదారుల నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. ఈ పెండింగ్ పనుల విషయమై చర్చించేందుకు అక్టోబర్ రెండవ వారంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులందరూ ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలని హితవు పలికారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు తనకు సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.



విద్యాశాఖకు సంబంధించి కేంద్రం ద్వారా మంజూరైన నిధుల గురించి ఎం.పీ ప్రశ్నించగా, పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 40 పాఠశాలలకు కేంద్రం ద్వారా రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు,లైబ్రరీలు,ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నామని డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు. అదేవిధంగా అమృత్ పథకం కింద జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపాలిటీలకు రూ.335 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతికుమార్ ఎం.పీ దృష్టికి తెచ్చారు. ఈ నిధులతో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపరుస్తున్నామని,భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనుల పూర్తికి కూడా అమృత్ పథకం నిధులను వెచ్చిస్తున్నామని అన్నారు. అటవీ శాఖకు 'కాంపా'పథకం ద్వారా మంజూరైన నిధులను సక్రమంగా వెచ్చిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎం.పీ అర్వింద్ ఫారెస్ట్ అధికారులకు సూచించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం అమలు తీరు గురించి ఎం.పీ ఆరా తీయగా,జిల్లాలో 23583 మంది దరఖాస్తులు చేసుకున్నారని,నల్గొండ తరువాత నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు.ఇప్పటివరకు 2592 మందికి శిక్షణ కూడా పూర్తి చేశామని వివరించారు.కాగా,అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రొటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ,పైడి రాకేష్ రెడ్డి సమావేశంలో ఆక్షేపణ తెలిపారు.దీనిపై ఎం.పీ స్పందిస్తూ,ప్రొటోకాల్ ఉల్లంఘన జరుగకుండా అధికారులు సంబంధిత ఎం.పీలు,ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులకు తప్పనిసరి ముందస్తుగానే తగిన సమాచారం అందించాలని అన్నారు.ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ కు సన్మానం

కాగా, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రావు పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని దిశా సమావేశం ముగిసిన అనంతరం ఎం.పీ అర్వింద్,ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు.సుమారు 38 సంవత్సరాల పాటు హన్మంత్ రావు అందించిన సేవలను కొనియాడారు.సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తించిన సందర్భంగా ఎదురైన అనుభవాలను హన్మంత్ రావు ఈ వేదికగా పంచుకున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్,డీఆర్డీఓ సాయాగౌడ్,వివిధ శాఖల అధికారులు,దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కబురు
KABURU TELUGU DAILY


# ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన చేసిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్





**– రోగులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం... కార్పొరేషన్ చైర్మన్ కాసుల**

**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**
బాన్సువాడ పట్టణంలోని మాతా శిశువు ఆసుపత్రిలో ఏరియా ఆసుపత్రి రోగులకు అందుతున్న వైద్య సేవలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి రోగులకు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మాతా శిశు ఆసుపత్రి వెనకాల తాత్కాలిక షెడ్డు నిర్మించే ఏర్పాటు కొరకు వ్యవసాయ సలహాదారు పోచారం దృష్టికి తీసుకువెళ్లి షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకుని, రోగుల పట్ల అశ్రద్ధ వహించరాదని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో కలెక్టర్ రాత్రి బస

**కబురు న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 28 :**
నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం పోచంపాడ్ లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం రాత్రి బస చేశారు. రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల స్టడీ అవర్స్ కొనసాగుతుండడాన్ని గమనించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ కె.సురేందర్ ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ భేటీ





అయ్యారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు. అన్ని తరగతి గదులను, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలన జరిపారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ ఉన్నారు.

# రాజీమార్గమే రాచమార్గం.... కోర్టు జడ్జి టిఎస్పి భార్గవి

**– లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారం...జడ్జి టిఎస్పీ భార్గవి**

**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**
బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయా లోక్ ఆదాలత్ కార్యక్రమంలో జడ్జి టిఎస్పి భార్గవి ఆధ్వర్యంలో 93 కేసులు పరిష్కారమయ్యాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, క్షణిక ఆవేశంలో జరిగే గొడవలు, హత్యలవల్ల తమ



జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ కేసుల వల్ల డబ్బుతో పాటు సమయాన్ని వృధా చేసుకుంటున్నారని, కోర్టు పరిధిలో మండల న్యాయ సేవ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, రూరల్ సిఐ సత్యనారాయణ గౌడ్, పట్టణ సిఐ మండల అశోక్, బారాసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణమూర్తి, న్యాయవాదులు ఖలీల్, మోహన్ రెడ్డి, మొగులయ్య, అయ్యాలా ఆనంద్, బాలరాజు, ఎస్లెలు రాజు, రాజశేఖర్, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగుకు నివాళు లర్పించిన బార్ అసోసియేషన్

**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,సెప్టెంబర్ 28 :**
నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భారత స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ జయంతి వేడుకలు బార్ అసోసియేషన్ హాల్ లో ఆయన చిత్రపటానికి బార్ అససియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,షహీద్ భగత్ సింగ్ 1907పంజాబ్ జన్మించి చిన్నతనం నుంచి స్వతంత్ర ఉద్యమం పట్ల ఆకర్షితుడే బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా పోరాటం చేసి దేశం కోసం పోరాడి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సైతం ముద్దాడి నేలకొరిగిన జాతీయ విప్లవకారుడని




ఆయన వీర మరణం దర్యానికి ప్రతీక నేటి యువత ఆయన దేశ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో భార్ అసోసియేషన్ ఉపాఅధ్యక్షులు పి.రాజు సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్,శ్రీహరి ఆచార్య,జె వెంకటేశ్వర,నరేందర్ రెడ్డి,మాణిక్ రాజ్,ఉదయ్ కృష్ణ,ప్రకాష్,శ్రీమన్,శుక్కబొట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ లను సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు...



**కబురు న్యూస్, బోధన్ సెప్టెంబర్ 28..**
బోధన్ రూరల్ సీఐ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన సిఐ విజయ్ కుమార్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. శనివారం పట్టణంలోని రూరల్ సీఐ కార్యాలయంలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన సీఐ విజయ్ కుమార్, బదిలీపై వెళ్తున్న కోల నరేష్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య మాదిగ, జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి మాదిగ, సీనియర్ నాయకులు గంధమాల చంద్రయ్య మాదిగ, పట్టణ అధ్యక్షులు తాడెం అబ్బయ్య మాదిగ, బోధన్ పట్టణ కార్యదర్శి బొడ్డు రవి మాదిగ, ఎం.ఎస్.పి నియోజక వర్గ నాయకులు జాదవ్ ఫకీర నాయక్, నాయకులు పిల్లల ప్రవీణ్ మాదిగ పాల్గొన్నారు.

# పట్టణ సిఐని సత్కరించిన ఇబ్రహీంపేట్ కాంగ్రెస్ నాయకులు



**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**
బాన్సువాడ పట్టణ సీఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సిఐ మండల అశోక్ ను ఆయన కార్యాలయంలో శనివారం ఇబ్రహీంపేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, నాయకులు వెంకట్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బండి సాయిలుయాదవ్, రఫిక్, శ్రీనివాస్ గౌడ్, నవీన్ రెడ్డి, చాకలి సాయిలు, ఏ వన్ తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

**– జిల్లా అధికారి జగన్నాదచారి..**

**కబురు న్యూస్,నిజామాబాద్,సెప్టెంబర్ 28 :**
పెంపుడు జంతువుల యజమానులు తమ జంతువులకు తప్పనిసరిగా యాంటీ రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగన్నాథ చారి



అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీ శివాజీ నగర్ లో ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పశు వైద్య శాలకు విచ్చేసిన 67 కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. జిల్లా వ్యాప్తంగా 456 టీకాలు ఆయా పశు వైద్యశాలలో అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నసీర్ అహ్మద్,గంగధరయ్య,బస్వారెడ్డి,కిరణ్, హన్మంతు రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయిశెట్టి భూలక్ష్మి స్మారకార్థం జెడ్ పి హెచ్ ఎస్ వీణవంక విద్యార్థులకు బహుమతుల ప్రధానం..

**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, సెప్టెంబర్ 28.**
వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ వీణవంక విద్యార్థులకు,వీణవంక గ్రామవాసి రాయిశెట్టి రాజ మల్లయ్య రిటైర్డ్ ఇంజనీర్ గా పదవి విరమణ పొంది, హనుమకొండలో స్థిర నివాసంగా ఉంటూ, పుట్టిన ఊరు రుణం తీర్చుకునేందుకు, తన అర్ధాంగి రాయిశెట్టి భూలక్ష్మి స్మారకార్థం,వీణవంక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతులలో ప్రతి సంవత్సరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుంది. గత ఏడాది మాదిరిగా శనివారం 15 మంది విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి 1,016 రూపాయలు , ద్వితీయ బహుమతి 616 రూపాయలు , తృతీయ బహుమతి 416 రూపాయలు అందజేయడం జరిగింది. అనంతరం గురువు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. దాదాపు పాఠశాలకు 12,000 వేల రూపాయల నగదు బహుమతులను ప్రధానం చేశారు.

## స్నేహితుడి కుటుంబానికి 11,116 రూపాయలు,25 కేజీల బియ్యం అందజేసిన మిత్రులు...

**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, సెప్టెంబర్ 28.**



వీణవంక మండల కేంద్రానికి చెందిన గొట్టే భాగ్యమ్మ ఇటీవల కాలంలో అనారోగ్య కారణంతో మృతి చెందగా, శనివారం మృతురాలి కుమారుడైన గొట్టే సాగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల 2008-09 లో పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి రూ.11,116 రూపాయలు , 25 కేజీల బియ్యాన్ని మిత్రుడైన సాగర్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో ఓరం అభిషేక్, మారేపల్లి సత్యపాల్, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, భోగం తరుణ్, కొండపాక శివ కుమార్, యార రాజు, శేఖర్, నీల ప్రభాకర్, జె.కుమారస్వామి, రాజ్ కుమార్, గోపి, యాసిన్, డి.రాజు, సుధాకర్ , రవితేజ, వెంకటేష్, శ్రీనివాస్, కృష్ణాజీ, రాజేష్, సాగర్ ,తిరుపతి, సురేష్, తదితర మిత్రులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ కళాశాల హాస్టల్ సంఖ్యా పెంచాలని జిల్లా కలెక్టర్ కు వినతి

**- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్.**

**కబురు న్యూస్, ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 28**



కరీంనగర్: నగరంలో ఉన్నటువంటి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ల సంఖ్యను పెంచుతూ విద్యార్థులకు ఎక్కువ సీట్లను కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్నటువంటి బీసీ సంక్షేమ కాలేజీ హాస్టళ్లలో బాయ్స్ మూడు గర్ల్స్ నాలుగు హాస్టల్లో విద్యార్థులకు సీట్లు సరిపోవడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. విద్యార్థులు సీట్లు దొరకక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీఏ, ఎంసీఏ,ఇంజనీరింగ్ ,వివిధ కోర్సులు చదివే విద్యార్థిని, విద్యార్థులకు సరిపడా సీట్లు అందుబాటులో లేకపోవడం వల్ల వివిధ గ్రామాల నుండి వస్తూ, పోవడం ప్రైవేట్ హాస్టల్లో డబ్బులు పెట్టి ఉంటూ తల్లిదండ్రులపై భారం పడుతుందన్నారు. గర్ల్స్ , బాయ్స్ హాస్టల్ల సంఖ్యని పెంచాలని, అలాగే ఇప్పుడు ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని వాటికి వెంటనే పక్కా భవనాలను నిర్మించాలని కోరమన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్,యువజన సంఘం ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఉమ మహేశ్వర్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి





**కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 28**

బాన్సువాడ పట్టణంలోని మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు ర్యాల మల్లారెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాచారి, హన్మజీపేట్ మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్త, నాయకులు ఎజాస్, నార్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్ లేబుల్ పురుగుమందులు వాడకంపై అవగాహన కార్యక్రమం

సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలంలోని అన్ని రైతు వేదికలలో ఆఫ్ లేబుల్ పురుగుమందుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు జగదేవ్పూర్ రైతు వేదిక లో మాట్లాడుతూ ఆఫ్ లేబుల్ పురుగుమందు అనగా పురుగుమందును వాడవలసిన మోతాదు కన్నా ఎక్కువ లేదా ఎక్కువగా వాడటం లేదా నిర్దేశించిన పంటలో కాకుండా వేరే పంటలో వాడడం లేదా నిర్దేశించిన పురుగుకు కాకుండా వేరే పురుగు నియంత్రణకు వాడటం అని ఇట్లా వాడటం ప్రమాదకరం మరియు సిఫార్సు చేయకూడదని అన్నారు.

# ప్రపంచ శాంతి, సామరస్యానికి మీడియా ఒక మార్గదర్శి

**. నేషనల్ మీడియా కాన్ఫరెన్స్లో పలువురు వక్తలు**

**. సదస్సుకు వెయ్యి మందికి పైగా జర్నలిస్టులు హాజరు**





**కబురు న్యూస్, అబు రోడ్,రాజస్థాన్:**

ప్రపంచ శాంతి సామరస్యానికి మీడియా ప్రధాన భూమిక పోషిస్తూ మార్గదర్శిగా నిలవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు రాజస్థాన్ మౌంట్ అబూలోని బ్రహ్మ కుమారీస్ ప్రధాన కార్యాలయం శాంతివన్‌లోని ఆనంద్ సరోవర్ లో మీడియా వింగ్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాధికారత – ఆరోగ్యకరమైన, సంతోషకరమైన సమాజం కోసం మీడియా పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన నోయిడాలోని ఇండియా టుడే మీడియా ఇనిస్టిట్యూట్ డీన్ మరియు డైరెక్టర్ డాక్టర్ ధ్రుబ జ్యోతి పతి మాట్లాడుతూ..నేను ఇక్కడకు రావడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడి అద్భుతమైన వాతావరణం ఉందన్నారు. ప్రపంచ శాంతిని కలిగించే శక్తి ఆధ్యాత్మికతకే ఉందని తెలిపారు. విభిన్న భాషలు, రంగులు మరియు సంస్కృతుల ప్రజలు సామరస్యంగా జీవించే గొప్ప సంస్కృతి నుండి మనం వచ్చామన్నారు. ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవడం ప్రారంభించినప్పుడు ప్రపంచంలోని చాలా సమస్యలు అంతం అవుతాయన్నారు. ప్రపంచ శాంతి మరియు సామరస్యానికి మీడియా ముఖ్య భూమిక పోషించాలన్నారు. ప్రొఫెసర్ డా.నరేంద్ర కౌశిక్ మాట్లాడుతూ... ప్రపంచంలో శాంతిని నెలకొల్పడంలో మీడియా పాత్ర ముఖ్యమన్నారు. దేశంలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో మీడియా సామరస్య సందేశాన్ని ఇవ్వాలన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ జైపూర్ హెరిటేజ్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం జాయింట్ డైరెక్టర్ మోతీలాల్ వర్మ మాట్లాడుతూ...సోషల్ మీడియా వల్ల సమాజంలో అశాంతి వాతావరణం నెలకొంటుందని అన్నారు. మళ్లీ ప్రజల జీవితాల్లో శాంతి మరియు మార్గదర్శకత్వం కోసం మీడియా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు దేవతలు, దేవతల ప్రపంచం ఉండే ఆ బంగారు సంస్కృతి నుంచి మనం వచ్చామని, అదే ప్రపంచాన్ని తిరిగి తీసుకురావాలంటే మనం ఆధ్యాత్మికత వైపు వెళ్లాలన్నారు.

**సంస్థ ప్రపంచ శాంతి కోసం కృషి చేస్తోంది...**

భారతదేశంతో సహా ప్రపంచం మొత్తం సానుకూలత మరియు ప్రపంచ శాంతి కోసం బ్రహ్మకుమారీస్ కుటుంబం ప్రచారం చేస్తోందని గుజరాత్ డిసా కాలమిస్ట్ మరియు స్వతంత్ర పాత్రికేయుడు భగవాన్‌దాస్ ఠక్కర్ అన్నారు. సంస్థ యొక్క ఏకైక లక్ష్యం ప్రపంచ శాంతి అన్నారు. ఇప్పుడు మీడియా కూడా ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. ఏదైనా యుద్ధంలో మీడియా పాత్ర సానుకూలంగా ఉంటే, ఆ యుద్ధాలు కూడా ముగుస్తాయన్నారు. భారతదేశంలో కరోనా కాలంలో, మీడియా సమాజానికి చాలా సానుకూల వార్తలను అందించిందన్నారు. మన ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న మీడియా పరిస్థితి చాలా క్లిష్టంగా ఉందని ముంబైలోని లోక్ సమాచార్ ఆల్ ఇండియా బ్యూరో చీఫ్ డాక్టర్ దీప్తి జోషి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీడియా అప్రమత్తంగా ఉండాలన్నారు.

**మీడియా లోక్ మంగళ్ పాత్ర పోషిస్తోంది-**

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ రాజస్థాన్ (జేఏఆర్) అధ్యక్షుడు హరి బల్లభ్ మేఘ్వాల్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచిన నారద ముని ప్రజా సంబంధాలను కొనసాగిస్తూ సమాచారాన్ని అందించారన్నారు. ప్రజా సంక్షేమంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నేడు జర్నలిస్టులు తమ రచనల ద్వారా ప్రతి రంగంలోనూ మంచి సందేశాలు ఇస్తున్నారన్నారు. వల్సాద్ జోనల్ కోఆర్డినేటర్ బికె రంజన్ సోదరి రాజయోగ ధ్యానం ద్వారా ప్రతి ఒక్కరికి లోతైన శాంతిని అందించారు. ఢిల్లీ కమ్యూనికేషన్ కన్సల్టెంట్ మరియు ఈవెంట్ మేనేజ్‌మెంట్ ప్రియదర్శిని నరేంద్ర, ఎంపీ గ్వాలియర్ సీనియర్ జర్నలిస్ట్ సురేష్ శర్మ, గుజరాత్ జోన్ అదనపు జోనల్ కోఆర్డినేటర్ బికె నందిని సోదరి కూడా తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్వాలియర్‌కు చెందిన బికె ప్రహ్లాద్ స్వాగతోపన్యాసం చేశారు. దీనిని భోపాల్‌కు చెందిన డాక్టర్ బికె రీనా సోదరి నిర్వహించారు. గుజరాత్ దీసాకు చెందిన బీకే శశికాంత్ కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ కోఆర్డినేటర్ బికె శాంతన్ అతిథులందరికీ శాలువా కప్పి జ్ఞాపికలను అందజేసి స్వాగతం పలికారు.

# జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీయే రాజమార్గం అన్న గౌరవ న్యాయమూర్తి శ్రీమతి కే.అనిత

**- జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**





**కబురు న్యూస్,దినపత్రిక మెదక్/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సౌజన్యంతో, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో తేదీ:28-09-2024 రోజున నర్సాపూర్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది.గౌరవ న్యాయమూర్తి శ్రీమతి కే.అనిత జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ గారు మాట్లాడుతూలి ఈరోజు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చెయ్యదగ్గ కేసులలో ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకొని కేసులను తొలగించుకోవచ్చు అన్నారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో తగదాలు పడి కేసులు నమోదై కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీయే రాజమార్గమని, శాంతియుతంగా మాట్లాడుకుని,కోపాలను పక్కనపెట్టి, ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

**ఈ కార్యక్రమంలో**

1) ఏ.కె. శ్రీనివాస్ గారు (అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సాపూర్)
2) పి సుధాకర్ అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్.
3) బి.లింగం (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సాపూర్)
4) ఎస్. మధు శ్రీ (లోక్ అదాలత్ బెంచ్ మెంబర్)
5) స్వరూప రాణి (లీగల్ సర్వీస్ న్యాయవాది)
6) డి. శ్రీధర్ రెడ్డి (బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సాపూర్)
7) ఆర్. శ్రీనివాస్ రెడ్డి (బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నర్సాపూర్)
8) జి. శ్రీనివాస్ గౌడ్ (సీనియర్ న్యాయవాది)
9) ఈ. సత్యనారాయణ (సీనియర్ న్యాయవాది)
10) ఏ. ఆనంద్ కుమార్ (న్యాయవాది)
11) కే. రాజు నాయక్ (న్యాయవాది)
12) ఏ. సాయిరాం (న్యాయవాది)
13) జె. రవి నాయక్ (న్యాయవాది)
14)ఎస్. పవన్ కుమార్ రెడ్డి ఎస్. బి.ఐ, ఏ. జి. ఎం. కోటి హైదరాబాద్.
15) నీలం జయంతి కిరణ్, ఎస్. బి.ఐ, ఆర్. బి. ఓ. సిద్దిపేట్.
16) పి. సునీల్ గాంధీ (మేనేజర్ ఎస్. బి. ఐ. నర్సాపూర్)
17) ఎం నాగలక్ష్మి బ్యాంక్ మేనేజర్ ఎస్.బి.ఐ. నర్సాపూర్.
18) ఆర్. రాజేష్ (బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్)
19) ఎం. మహేష్ కుమార్ (ఎస్. బి. ఐ.-ఎఫ్. ఓ. కౌడిపల్లి)
20) కె. సమీర్ (ఎఫ్ ఓ ఎస్, ఎస్. బి. ఐ. కౌడిపల్లి)
21) కె.పద్మావతి( కోర్టు సూపరెంట్)
22) టి. ఆంజనేయులు,
23)అరుణ,
24)వై. శ్రీనివాస్, లీగల్ సర్వీస్ సిబ్బంది,
25) పాషా,
26)శ్రీకళ,

నర్సాపూర్,కోర్టు సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ యు.అభిషేకం, కె.హరిబాబు, ఈ.దిలీప్, శ్రీనివాస్, సి.హెచ్. అనిల్, మరియు కక్షిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# నేడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సమావేశం...

**- నియోజకవర్గ ఇన్చార్జ్ కిష్టయ్య...**

**కబురు న్యూస్,శంకరపట్నం సెప్టెంబర్ 28**




ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శంకరపట్నం మండల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని మానకొండూర్ నియోజకవర్గం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఇంచార్జ్ దేవునూరి కిష్టయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిష్టయ్య మాట్లాడారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ, జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు శంకరపట్నం మండల నూతన కమిటీ ఎన్నిక మండల కేంద్రంలోని లక్ష్మిప్రసన్న ఫంక్షన్ హాల్లో ఈ నెల 29 ఆదివారం నేడు మండలంలోని మొలంగూర్ శివారులో గల శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో సమావేశాన్ని నిర్వహించి, మండల బాడీని ఎన్నుకోవడం జరుగుతుందని, సమావేశానికి, ఈ నియామకానికి ఎస్.సి,ఎస్టి, బి.సి,మైనారిటీ,అంబేద్కర్ వాదులు, అధిక సంఖ్యలో హాజరై ఈ కమిటీ నియామకం కోసం తమ వంతు కృషి చేసి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటును విజయవంతం చేయాలని,మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గొట్టె అర్జున్, ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు గరిగె ప్రభాకర్, బండారి తిరుపతి, సంఘం సభ్యులు నాంపల్లి తిరుపతి ఎల్కపెల్లి సుధీర్,గొర్ల కొమరయ్య,ఆడితం కుమారస్వామి వడల దేవరాజ్, రాజు,దేవునూరి రాకేష్, కన్నం సోను, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ల త్యాగం కాంగ్రెస్‌కు తెలియదు.. మోదీ ఫైర్



●ఎన్నికల నేపథ్యంలో జమ్మూలో ఏర్పాటుచేసిన ప్రచార ర్యాలీలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతిపక్షాలపై ఆయన నిప్పులు చెరిగారు.

కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 28

జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలోనే జమ్మూలో భాజపా ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీపాల్గొన్నారు. భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, ఎన్సీపీ, పీడీపీ ఈ మూడు కుటుంబ పార్టీలతో జమ్మూకశ్మీర్ ప్రజలు విసిగిపోయారని ప్రధాని విమర్శించారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్షను ఈ ప్రాంత ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలని వారు ఆకాంక్షిస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన జవాన్ల విలువ కాంగ్రెస్‌కు తెలియదంటూ ఆ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు. "కాంగ్రెస్ హయాంలో సరిహద్దుల్లో కాల్పులు జరిగినప్పుడల్లా ఆ పార్టీ తెల్ల జెండాలను ఎగురవేసింది. కానీ, భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. భారత్ ఉగ్రవాదులపై ఎదురుకాల్పులకు దిగింది. 2016 సెప్టెంబరు 28 రాత్రి సర్జికల్ స్ట్రైక్ జరిగింది. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడి చేయగలిగిన నవ భారత్‌ను నాడు ప్రపంచమంతా చూసింది. దేశ రక్షణ కోసం జవాన్లు చేసిన త్యాగం విలువ ఆ పార్టీకి తెలియదు. వారిని ఎన్నడూ గౌరవించలేదు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ సైనికులకు మాయమాటలు చెప్పింది. 'వన్ ర్యాంక్, వన్ పెన్షన్' ఇస్తామంటూ వారిని ఎదురుచూసేలా చేసింది" అని తీవ్ర ఆరోపణలు చేశారు.

**పూర్తి మెజారిటీతో ధికారంలోకి..**

జమ్మూకశ్మీర్‌లోని ఏడు జిల్లాల పరిధిలో తొలిదశ కింద 24 శాసనసభ నియోజకవర్గాలకు ఇటీవల జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 61 శాతం పోలింగ్ నమోదవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. "ఈ విజయదశమి మనందరికీ ఎంతో ప్రత్యేకం. జమ్మూకశ్మీర్‌లో తొలిసారిగా భాజపా ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది.

# డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశ్యం లేక తిరుమల పర్యటన రద్దుపూటకో మాట మాట్లాడడం జగన్‌కు అలవాటే

## హోంమంత్రి అనిత ఘాటు విమర్శలు




● డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే జగన్ తిరుమల పర్యటనను ఆపేసుకున్నారని ఏపీ హోంమంత్రి అనిత ఆరోపించారు.

●శనివారం ఉదయం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని విమర్శించారు.

●జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారని, నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు.

కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 28

అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని దుమ్మెత్తిపోశారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా అని ప్రశ్నించారు. జగన్‌ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే అని అన్నారు. తిరుమలకు వెళ్లడానికి జగన్‌కు ఇష్టం లేదనీ, డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారనీ అనిత అన్నారు. పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని అనిత విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా ఆయన్ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే? తిరుమల వెళ్లేందుకు జగన్‌కు ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్లు రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్.. ఏరోజైనా తిరుమల లడ్డూ తిన్నారా? ఆయనకు ప్రసాదం ఇస్తే టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టేస్తారు. అక్షింతలు వేస్తే దులుపేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడుతున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే.. ఆ పదమే సిగ్గుపడుతుంది. శుక్రవారం జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేశామా? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారని అనిత తెలిపారు.

## వారందరికీ లేని ఇబ్బంది జగన్‌కు ఎందుకు..?: భాజపా అధికార ప్రతినిధి




●తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారం అత్యంత దురదృష్టకరమైన విషయమని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ అన్నారు.

కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 28

తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారం అత్యంత దురదృష్టకరమైన విషయమని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ అన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. "వైకాపా పాలనలో జగన్ ఇతర మతస్థులను తితిదే ఛైర్మన్లుగా నియమించారు. హిందువులు పవిత్రంగా భావించే ప్రసాదంలో కల్తీ చేయటం దారుణం. కల్తీ జరిగిన విషయం ల్యాబ్ రిపోర్టులు తేటతెల్లం చేస్తున్నాయి. జగన్ పాలనలో తిరుమలకు వచ్చే భక్తులను దోపిడీ చేశారు. 18 సార్లు కల్తీ నెయ్యి వెనక్కి పంపామని చెప్పిన జగన్..

# వైకాపా అసత్య ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

●వైకాపా వేగంగా వ్యాప్తి చేయాలనుకుంటున్న అసత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు తెలిపారు.



కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 28

వైకాపా వేగంగా వ్యాప్తి చేయాలనుకుంటున్న అసత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. మనం ప్రజలకు నిజం చెప్పే లోపు జగన్ అబద్ధాలను ప్రచారం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం-పార్టీ సమన్వయంతో కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని చెప్పారు. అనంతపురం జిల్లాలో రాములవారి రథానికి నిప్పుపెట్టిన ఘటనలో పోలీసుల తీరుపై సీఎం వద్ద నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఇక్కడి సంప్రదాయాలను కించపరుస్తూ.. జగన్ దేశంలో ఎందుకుండాలి?: మంత్రి గొట్టిపాటి రవి

కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 28



వైకాపా అధ్యక్షుడు జగన్‌ను వెంటనే దేశ బహిష్కరణ చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. దేశ సంప్రదాయాలు పాటించకపోగా కించపరిచినందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి దేశంలో బతుకుతున్నామో అన్న వ్యాఖ్యలను జగన్ ఉపసంహరించుకోవాలని చెప్పారు. మత సిద్ధాంతాలను గౌరవిస్తేనే మంచి పౌరుడు అవుతారని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధికి మత విశ్వాసాలు, సంప్రదాయాలను కించపరచడం బాధాకరమన్నారు. డిక్లరేషన్ ఇవ్వాల్సిందే అనడంతో మత సామరస్యాన్నే కించపరుస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశాలతో జగన్ అత్యున్నత పదవులు పొంది, వాటిని అడ్డం పెట్టుకుని దేశ సంపదను కొల్లగొట్టారని ఆరోపించారు. ఇక్కడి సంప్రదాయాలను కించపరిచుస్తూ.. భారతదేశంలో మాత్రం జగన్ ఎందుకుండాలని మంత్రి గొట్టిపాటి రవి ప్రశ్నించారు.

# నేడు తిరుమలలో పర్యటించనున్న సిట్

●లడ్డూ వివాదంపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం ఇవాళ మధ్యాహ్నం తిరుమలలో పర్యటించనుంది.



కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 28

లడ్డూ వివాదంపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం ఇవాళ మధ్యాహ్నం తిరుమలలో పర్యటించనుంది. సిట్ అధిపతి సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో బృంద సభ్యులు తిరుమలలో పర్యటించనున్నారు. తితిదే ఈవో శ్యామలరావుతో సిట్ అధికారులు సమావేశం కానున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సిట్ కోసం తితిదే ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయనుంది.

# లడ్డూలో కల్తీ నెయ్యి పాపం జగన్‌దే

●తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన పాపం వైకాపా అధినేత జగన్‌దే అని.. ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.



కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 28

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన పాపం వైకాపా అధినేత జగన్‌దే అని.. ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన బంధువులైన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను తితిదే ఛైర్మన్లుగా, తనకు అనుకూలమైన అధికారి ధర్మారెడ్డిని ఈవోగా నియమించారని చెప్పారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వినియోగించిన నెయ్యి విషయంలో జగన్ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వెంకటేశ్వర స్వామి భక్తులు ఆందోళనకు గురయ్యారన్నారు. నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానని, బయట ఇతర మతాలను గౌరవిస్తానని చెప్పిన జగన్.. డిక్లరేషన్‌లో సంతకం చేసే ధైర్యం లేక తిరుమలకు వెళ్లలేదని ఎద్దేవా చేశారు.

# వైకాపా పాలనలో జరిగిన గనుల దోపిడీపై విచారణ జరపాలి : వైఎస్ షర్మిల



●వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడీపై విచారణ జరపాలని వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విజయవాడ: వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడీపై గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి లాంటి తీగలే కాదు, పెద్ద డొంకలు కూడా కదలాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్‌లో ఉన్నా.. విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకట్ రెడ్డి అయితే.. తెరవెనుక ఉండి, సర్వం తానై, రూ.వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. నిందితులు వైకాపా నేతలంటూనే రాజకీయ ప్రమేయం లేదని భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడాన్ని నేతలు ప్రస్తావించారు. విచారణ పూర్తి చేయకుండా రాజకీయ ప్రమేయం లేదనడం సరికాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని నేతలు కోరారు.

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం.. విచారణ చేపట్టిన సిట్

కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 28

శ్రీవారి లడ్డు తయారీలో వినియోగించే కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. తన విచారణ చేపట్టింది. తొలుత సిట్ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కమిటీకి నేతృత్వం వహిస్తున్న గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, తిరుపతి ఏఎస్పీ వెంకట్రావు, డీఎస్పీలు సీతారామారావు, శివ నారాయణ స్వామి, సీఐలు సత్యనారాయణ, ఉమామహేశ్వర్, సూర్యనారాయణ స్వామివారి సేవలో పాల్గొన్నారు. స్వామి దర్శనానంతరం తితిదే అధికారులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల సహస్ర దీపాలంకరణ సేవ, ఉత్సవమూర్తులను త్రిపాఠి దర్శించుకున్నారు.

# అబుదాబి వేదికగా ఐఫా సినీ పండగ

## సందడి చేసిన భారతీయ సినీ తారలు

కబురు సినిమా సెప్టెంబర్ 28..

ఐఫా 2024 సినీ పండగ అబుదాబి వేదికగా అంగరంగ వైభవంగా జరుగుతోంది. దక్షిణాది, ఉత్తరాది తారలు ఈ వేడుకలో సందడి చేస్తున్నారు. చిరంజీవి 'ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' పురస్కారం' అందుకోగా సమంత వుమెన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నారు. సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక అబుదాబి వేదికగా ఘనంగా జరగడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి నటులు హాజరై సందడి చేస్తున్నారు. స్టార్ నటులు సమంత, రానా, వెంకటేశ్, బాలకృష్ణ, చిరంజీవి, ఐశ్వర్య రాయ్ బచ్చన్, కృతి సనన్, కీర్తి సురేశ్, మృణాల్ ఠాకూర్, నాని, ఏఆర్ రెహమాన్, ఊర్వశి రౌతేల, షాహిద్ కపూర్ తదితరులు సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్‌గా మారాయి. గోల్డెన్ లెగసీ అవార్డును కరణ్‌జోహార్ చేతుల మీదుగా బాలకృష్ణ అందుకున్నారు. వేదికపై టాలీవుడ్ అగ్ర హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్ సందడి చేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా- చిరంజీవి ఔట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ ఇండియన్ సినిమా - ప్రియదర్శన్, ఉమెన్ ఆఫ్ ది ఇయర్ - సమంత గోల్డెన్ లెగసీ అవార్డు - బాలకృష్ణ, ఉత్తమ చిత్రం (తమిళం) - జైలర్‌కు దక్కాయి.















## అమరన్...మేజర్ ముకుంద వరదరాజన్ జీవితం



కబురు సినిమా సెప్టెంబర్ 28..

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రం 'అమరన్' . ఉగ్ర దాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితం ఆధారంగా దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి రూపొందిస్తున్న చిత్రమిది. శివ కార్తికేయన్ ముకుంద్ పాత్ర పోషిస్తుండగా ఆయన సతీమణి ఇందు రెబెకా పాత్రలో సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సాయిపల్లవి రోల్‌ను పరిచయం చేస్తూ చిత్రబృందం శుక్రవారం ఓ స్పెషల్ వీడియో షేర్ చేసింది. ఇందుగా సాయిపల్లవి యాక్టింగ్ చూసి సినీప్రియులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె వారికి ధన్యవాదాలు చెప్పారు. అనంతరం తన రోల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను ఇప్పటివరకూ బయోపిక్‌లో నటించలేదు. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. పాత్రను అర్థం చేసుకొని.. దానికి అనుగుణంగా వర్క్ చేశా. భావోద్వేగాలకు పూర్తి న్యాయం చేయాలనుకునేదాన్ని. 'అమరన్' ఆఫర్ వచ్చిన తర్వాత ఈ రోల్‌కు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలనుకున్నా. ముకుంద్ సతీమణి ఇందు రెబెకాను కలిశా. ఆమెతో ఎన్నో విషయాల గురించి మాట్లాడా. పాత్రకు సంబంధించిన ఎమోషన్స్ గురించి అవగాహన పొందా అని సాయిపల్లవి తెలిపారు. శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రమిది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ దీనిని నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ స్వరాలు అందిస్తున్నారు. ఆర్మీ ఆఫీసర్ పాత్ర పోషించేందుకు తొలుత చాలా కష్టమనిపించిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శివ కార్తికేయన్. కశ్మీర్ వెళ్లి సైనికుల బాధ్యతల గురించి తెలుసుకున్నానని, వారి కష్టం ముందు తాను పడిన శ్రమ తక్కువ అనిపించిందన్నారు. 'అమరన్' కథ విన్నాక నిద్ర పట్టలేదని, ఎలాగైనా ఆ స్టోరీని తెరకెక్కిం చాలని నిర్ణయించుకున్నట్టు గతంలో ఓ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. అక్టోబరు 31న తెలుగు, తమిళంలో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి సంయుక్తంగా శ్రేష్ఠ్ మూవీస్ పతాకంపై విడుదల చేస్తున్నారు.

## కుటుంబ కథాచిత్రం..సత్యం సుందరం

కబురు సినిమా సెప్టెంబర్ 28..

తమిళ హీరో సూర్య తమ్ముడు కార్తి నటించిన చిత్రం 'మెయ్యళగన్'. తమిళంలో 27న విడుదల కాగా, 'సత్యం సుందరం' టైటిల్‌తో తెలుగులో 28న ప్రేక్షకుల ముందుకొచ్చింది. బంధాలు, భావోద్వేగాల సమాహారంగా ఈ చిత్రం తెరకెక్కింది. సత్యం, తన కుటుంబం ఉద్దండరాయుని పాలెంలో తరతరాలుగా వస్తున్న ఇంట్లో నివశిస్తుంటారు. బంధువుల వల్ల ఆస్తి తగాదాలతో సత్యమూర్తి (అరవింద్ స్వామి), ఆయన తండ్రి రామలింగం (జయప్రకాశ్) మూడు తరాలుగా నివసిస్తున్న ఇంటిని కోల్పోతారు. ఇక ఆ గ్రామంలో ఉండటం ఇష్టం లేక వైజాగ్ వెళ్లి స్థిరపడతారు. దాదాపు 20 ఏళ్లు సొంతూరికి, బంధువులకు దూరంగా ఉంటారు.తప్పనిసరి పరిస్థితుల్లో చిన్నాన్న కుమార్తె భువన (స్వాతి కొండె) వివాహానికి వెళతారు. అక్కడ బావా అంటూ ఎంతో ఆప్యాయంగా తనను తాను పరిచయం చేసుకుంటాడు ఓ వ్యక్తి (కార్తీ). సత్యమూర్తి చుట్టూనే తిరుగుతుంటాడు. చిన్నప్పటి జ్ఞాపకాలను చెబుతుంటాడు. అసలు సత్యమూర్తిని బావా అంటున్న వ్యక్తి పేరు ఏమిటి? అతని జీవితంలో సత్యమూర్తి వల్ల వచ్చిన మార్పులు ఏంటి. సత్యమూర్తికి అతనేం అవుతాడు అన్నది కథ. అయితే మన ప్రమేయం లేకుండా మన వల్ల వేరొకరి జీవితంలో జరిగే మంచి ఒక్కోసారి మనమేంటో మనకు తెలియజేస్తుంది. చేసిన తప్పుల్ని సరి చేస్తుంది. అలాంటిదే ఈ కథ. మనిషి జీవితం ఆనందంగా ఉండాలంటే డబ్బు, పేరు మాత్రమే కాదు. మంచి కోరే మనిషి అవసరం అన్న ఇతివృత్తానికి బంధాలు, భావోద్వేగాలను జోడించి దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందించారు. సినిమా ప్రారంభ సన్నివేశం సొంత ఊరిని, ఉన్న ఇంటికి వదిలి వెళ్లలేక ఓ కుర్రాడు కన్నీరుమున్నీరవుతుంటే... అతడి పాత్రతో మనమూ ప్రయాణిస్తాం. అతని భావోద్వేగం మనది అని భావిస్తాం. జీవితంలో




మనకు అయినవాళ్లే మోసం చేస్తారని, తన కుటుంబాన్ని తప్ప ఎవరినీ నమ్మకుండా ఉండే సత్యం లాంటి వ్యక్తికి.. ఎలాంటి సాయం ఆశించకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని కోరుకునే వ్యక్తులు కూడా ఉంటారని సత్యమూర్తి పాత్రతో చక్కగా చెప్పారు. కార్తి పాత్ర స్వచ్ఛమైన మంచి మనసున్న మనిషిగా చూపించారు. దర్శకుడు ఈ కథ విషయంలో నమ్ముకుంది రెండే.. వినోదం, భావోద్వేగం. ఈ రెండింటిని జంట పక్షుల్లాగా ఒకదానితో ఒకటి ట్రావెల్ అయ్యేలా చేశారు. సినిమా నిడివి దాదాపు మూడు గంటలు. చెల్లెలు భువన పెళ్లికి తనకు ఎంతో ఇష్టమైన వస్తువులు గిఫ్ట్‌గా తెచ్చి వేదికపై ఇస్తూ... గాజులు తొడిగి, పెళ్లి వేదికపై నేల పై కూర్చుని కాళ్లకు పట్టీలు పెట్టే సన్నివేశం ఎంతో హృద్యంగా, గుండె బరువెక్కేలా ఉంది. సత్యం,సుందరం పాత్రలకు కార్తి, అరవింద్ స్వామి సరిగ్గా సరిపోయారు. శ్రీదివ్య కనిపించింది కాసేపే అయిన చక్కగా నటించింది. అలాగే దేవ దర్శిని, రాజ్‌కిరణ్, స్వాతి కొండె, జయప్రకాశ్, శ్రీరంజని తమ పాత్ర మేరకు చక్కగా అభినయించారు. ఆస్తి తగాదాలు, కుటుంబాలు విడిపోవడం, దగ్గర వారికి దూరంగా ఉండటం, అనేది కొత్త పాయింట్ ఏమీ కాదు. కానీ ఆ కథను ప్రేక్షకులు అంగీకరించేలా ఎలా ప్రజంట్ చేశామన్నది ముఖ్యం. ఈ చిత్రం విషయంలో దర్శకుడు అదే చేశాడు. తను నమ్ముకున్న వినోదం, భావోద్వేగాలను తెరపై చూపిస్తూ దానికి ప్రేక్షకులు ఓన్ చేసుకునేలా చేశాడు. మనల్ని మనం గుర్తు చేసుకునేలా, బాల స్మృతుల్ని కళ్ల ముందు మెదిలేలా చేశాడు. అంతకు మించి కొన్ని సన్నివేశాల్లో కంటికి తెలియకుండా కళ్లు చెమర్చేలా చేశాడు. సొంతూరులో రెండు పెద్ద ఇళ్లు, ఓ పెళ్లి మండపం, వాగు, ఇంటి వెనుక పెరడు, ఓ పది పాత్రలు ఇవే ఈ సినిమాలో ఎక్కువగా కనిపించింది. కమర్షియల్ హంగులు లేవు. సందర్భానుసారంగా సాగే పాటలే తప్ప గ్లామర్ పాటలకు, ఛాన్సే ఇవ్వలేదు. ౢ÷ట్స్‌కి అసలు తావే లేదు. ఏ మాత్రం కమర్షియల్ కోణం లేని మట్టి సినిమా ఇది. బ్యూటిఫుల్ ఎమోషనల్ జర్నీ.

## తొలిరోజే దేవర కలెక్షన్లు హిట్టు



కబురు సినిమా సెప్టెంబర్ 28..

ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నందమూరి తారక రామరావు హీరోగా వచ్చిన చిత్రం దేవర. సోలో హీరోగా ఎన్టీఆర్ నుంచి ఆరేళ్ల తర్వాత వచ్చిన సినిమా.. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన నాలుగో సినిమా.. ఎన్టీఆర్- కొరటాల కాంబినేషన్ లో వచ్చిన రెండో సినిమా.. శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తెలుగు తెరకు పరిచయమైన సినిమా.. ఓవర్సీస్‌లో ప్రీసేల్‌లో అత్యంత వేగంగా మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన తొలి సినిమా.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, భారీ అంచనాలు మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దేవర' మొదటిరోజే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. దీంతో ప్రభాస్ ఆదిపురుష్ పేరిటా ఉన్న (రూ.140 కోట్ల) రికార్డును బద్దలు కొట్టింది. ఇకపోతే ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది హైయెస్ట్ కలెక్షన్లు అని చెప్పుకోవచ్చు. ఇక రానున్న రెండు రోజులు వీకేండ్‌తో పాటు దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక డే1 అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాలలో చూసుకుంటే దేవర ఐదో స్థానంలో ఉంది. రూ. 223 కోట్లతో ఆర్ఆర్ఆర్ మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి (రూ.217 కోట్లు) మూడో స్థానంలో కల్కి (రూ.180 కోట్లు) నాలుగో స్థానంలో సలార్ (రూ.178 కోట్లు) ఉన్నాయి.

## మహేశ్‌బాబుతో సినిమా..మౌనంగా రాజమౌళి

కబురు సినిమా సెప్టెంబర్ 28..

టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రీ ప్రొడక్షన్ వర్క్ తో పాటు టెస్ట్ షూట్ సైతం జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. దాదాపు నాలుగు నుంచి అయిదు నెలల పాటు ఈ ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగనున్నట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు మహేష్ బాబు, రాజమౌళి కాంబో మూవీ గురించి వచ్చిన వార్తలు అన్నీ ఎవరికి వారు ఊహించుకున్నవే. ఒక్కటి కూడా అధికారికంగా మేకర్స్ నుంచి రాలేదు. మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా విషయమై నోరు విప్పడం లేదు. ఈ మధ్య కాలంలో మహేష్ బాబు జుట్టు బాగా పెంచి కనిపిస్తున్నారు. కనుక రాజమౌళి సినిమాలో మహేష్ బాబు జుట్టు, గడ్డం తో కనిపిస్తాడనే విషయం మాత్రం స్పష్టత వచ్చింది. ఇతర ఏ విషయాల గురించి రాజమౌళి నుంచి స్పందన రాలేదు. ఎన్టీఆర్ దేవర సినిమా విడుదల అయింది. ఆ సినిమా విడుదల సందర్భంగా రాజమౌళి థియేటర్ కు ఫ్యామిలీతో సహా వెళ్లారు. సినిమా థియేటర్ లో ఒక మహేష్ బాబు అభిమాని బాబుతో సినిమా ఎప్పుడు అంటూ రాజమౌళిని ప్రశ్నించారు. సినిమా ఎప్పుడు మొదలు పెట్టబోతున్నారు అంటూ సదరు అభిమాని అరిచినా రాజమౌళి కాస్త అటుగా చూసి చిరునవ్వు నవ్వి వదిలేశాడు తప్ప కనీసం నోరు విప్పలేదు. కొన్ని రోజుల క్రితం మత్తువదలరా 2 సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియా ముందుకు రాజమౌళి వచ్చారు. ఆ సమయంలోనూ రాజమౌళి ని మహేష్ బాబు సినిమా గురించి ప్రశ్నించిన సమయంలో పెద్ద కర్ర పట్టుకుని కొట్టేందుకు వచ్చారు తప్ప ఏ విషయం చెప్పలేదు. ఆ మధ్య ఒక అంతర్జాతీయ మీడియా ముందు మాత్రం తాను మహేష్ బాబుతో ఒక భారీ యాక్షన్ సినిమా తీయబోతున్నట్లు చెప్పుకొచ్చారు. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సంక్రాంతికి వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. దాంతో రాజమౌళి తో చేయబోతున్న సినిమా అయినా మహేష్ బాబుకు బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్ ను ఇస్తుందేమో అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిన తర్వాత అయినా రాజమౌళి నోరు విప్పుతాడా అనేది చూడాలి.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com